విశాలాంధ్ర
కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు
బుధవారం 19 మార్చి 2025 8 పేజీలు

విలీనం తిప్పలు!

- ఏడాదికి ఎన్ని బడులు... ఏంటి సారూ..ఇది...?
- పాఠశాలలు మూసివేయడంతో విద్యార్థుల అవస్థలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

విస్సన్నపేట ఎస్టీ కాలనీ ప్రభుత్వ పాఠశాల

"విస్సన్నపేట ఎస్సీవాడకు చెందిన నేను గతేడాది 3వ తరగతి వరకు సీఎస్ఐ బడిలో చదువుకున్నాను. ఎయిడెడ్‌లో ఉందంటూ ఈ బడిని మూసివేశారు. దీంతో కొంత దూరంలోని ఎస్టీ కాలనీ మండలపరిషత్తు పాఠశాలలో చేరాను. అక్కడ 3, 4, 5 తరగతులు రద్దు చేశామంటూ జడ్పీ పాఠశాలలో చేర్చారు. నాల్గవ తరగతి చదువుతున్న నన్ను ఇప్పుడు నిబంధనలు మారాయంటూ అక్కడి నుంచి తిరుపతమ్మపేటలోని పాఠశాలకు వెళ్లమంటున్నారు. ఇది విస్సన్నపేటలో నాల్గవ తరగతి చదువుతున్న ఒక చిన్నారి ఆవేదన.."

విశాలాంధ్ర-విస్సన్నపేట : విద్యావ్యవస్థను గాడిన పెట్టే దిశగా సంస్కరణలు అమలు చేస్తున్నాం ఇది గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పిన మాటలు. గత ప్రభుత్వం తొలినాళ్లలో నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ బడులను సుందరంగా తీర్చిదిద్దినా, అక్కడి విద్యార్థులను దూరప్రాంతంలో ఉన్న పాఠశాలలకు బదలాయించింది. నేటి ప్రభుత్వం తిరిగి నాడు బదలాయించిన విద్యార్థులను తిరిగి మరో పాఠశాలకు పంపుతూ నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రతి ఏటా వివిధ ప్రాంతాల్లోని బడుల్లోకి మారుతూ విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యాలయాల విలీన ప్రక్రియ చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ దిశగా ఇప్పటికే గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు, అభ్యంతరాలతో కూడిన ముసాయిదాలను పంపాలని మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలివ్వగా, పలు మండలాల్లో వీటిని ఎమ్మీవోలు ఉన్నతాధికారులకు పంపారు. గత ఏడాది ఒక బడి నుంచి మరో బడికి వచ్చిన తాము విలీన ప్రక్రియ నేపథ్యంలో ప్రస్తుతం ఇక్కడి నుంచి ఏ బడికి వెళ్లబోతున్నామనే ఆలోచనలతో విద్యార్థుల లేత మనస్సులు గందరగోళ పరిస్థితికి గురవుతున్నాయి. విస్సన్నపేట ఎస్సీవాడలో తొలినుంచి కొనసాగుతున్న సీఎస్ఐ ఎయిడెడ్ -మిగతా 2 లో ...

పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి

కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

2

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : బుధవారం సా॥ : 6:23
సహోరి : గురువారం ఉ॥ : 4:56

జర్మనీలోని మేయర్‌కు సీపీఐ నేతల అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర - దాచేపల్లి : జర్మనీ దేశంలోని ఆల్క్ బ్యాగ్ ల్యాండ్ సిటీకి మేయరుగా ఎన్నికైన డాక్టర్ గుజ్జుల రవీంద్రారెడ్డి ఇండియాకు వచ్చారు. దీనిలో భాగంగానే మంగళవారం హైదరాబాద్ వచ్చిన ఆయన -మిగతా 2 లో ...

ఐఐటి మెడికల్ అకాడమీని కొనసాగించాలి

అకాడమీ మూసివేతను వ్యతిరేకిస్తున్నాం : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్

విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్): ఈడుపుగల్లు ఐఐటీ మెడికల్ అకాడమీ మూసివేస్తూ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం సాయి కుమార్ అన్నారు. మంగళవారం దాసరిభవన్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర ముఖ్య నాయకుల సమావేశం ఎస్ రంజిత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సాయికుమార్ పాల్గొని మాట్లాడుతూ 600మంది వున్న మొదటి సంవత్సర విద్యార్థుల విద్యా భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని అన్నారు. వాస్తవ కారణాలను కప్పిపుచ్చి వందలాది మంది పేద , మధ్యతరగతి విద్యార్థినీలు విద్య అభ్యసిస్తున్న మెడికల్ అకాడమీ -మిగతా 2 లో ...

ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యత

కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : భవ్యా, చెట్టినాద్ సిమెంట్ ఫ్యాక్టరీలు ఏర్పాటుకై పొలాలు ఇచ్చిన రైతు కుటుంబములో అరుహులైన వారికి విధిగా ఉపాధి కల్పించి స్థానికులకు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ .పి.అరుణ్‌బాబు ఆయ కంపెనీ ప్రతినిధులను కోరారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని ప్రజా పిర్యాదుల పరిష్కార హాలులో భవ్యా, చెట్టినాద్ సిమెంట్ ఫ్యాక్టరీలు, గ్రామస్తులు, అధికారులతో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు యస్పి. కంచి శ్రీనివాసరావుతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా అభివృద్ధికి పరిశ్రమల అవసరం చాలా ముఖ్యమన్నారు. పరిశ్రమలకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. భవ్యా, చెట్టినాద్ సిమెంట్ పరిశ్రమలు ఉన్న తంగేడ, పెదగార్లపాడు ప్రదేశాలలోని పొలాలు రైతులు -మిగతా 2 లో ...

నాటుసారా రహిత జిల్లా లక్ష్యంగా 'నవోదయం 2.0'

సమష్టి భాగస్వామ్యంతో నాటుసారాను అరికడదాం

విస్తృత అవగాహన కార్యక్రమాలు : కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గ్రామాన్ని, మండలాన్ని, జిల్లాను తద్వారా రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా మార్చేందుకు సమష్టి భాగస్వామ్యంతో నాటుసారాను సమాజం నుంచి దూరం చేసే లక్ష్యంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. తిరువూరులో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన నవోదయం 2.0 కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అధికారులతో కలిసి ప్రత్యేక ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో ...

రాజకీయ పార్టీల సూచనలు పాటించాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ

2

(మొదటి పేజీ తరువాయి)

జర్మనీలోని మేయర్‌కు సీపీఐ నేతల అపూర్వ స్వాగతం

దంపతులను దాచేపల్లిలోని సీపీఐ నేతలతో పాటు పలువురు కలిసి ఆత్మీయ స్వాగతం పలికారు. అదేవిదంగా దాచేపల్లితో ఆయనకున్న మూలాలతో పాటు అనుబంధం నేపథ్యంలో అందరూ కలిసి అభినందించి ఘనంగా సత్కరించారు. వారిలో సీపీఐ గురజాల నియోజకవర్గం కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, నడికూడి పూర్వ పంచాయతీ మాజీ సర్పంచి బుర్రి విజయ్ కుమార్ రెడ్డి, దుబాయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐఐటి మెడికల్ అకాడమీని కొనసాగించాలి

మూసివేసేందుకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ తీసుకున్న చర్యలు విద్యార్థులకు ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాడమీ అధికారులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులను మరో ఐఐటీ క్యాంపస్‌లోకి తీసుకుంటామని చెప్పడం హేయమైన నిర్ణయమని తెలిపారు. ఈడుపుగల్లు ఐఐటీ మెడికల్ అకాడమీని కొనసాగిస్తూనే విద్యార్థులకు మెరుగైన విద్య, , భవిష్యత్ భద్రంగా ఉంటుందని అందుకే విద్యార్థినిల భద్రత దృష్ట్యా కొనసాగిం చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఐఐటి మెడికల్ అకాడమీని కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థినిలు వారి యొక్క తల్లిదండ్రులను కలుపుకొని ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కార్తీక్, విజయవాడ నగర కార్యదర్శి జగదీష్, సహాయ కార్యదర్శి షణ్ముఖ ప్రియా, ఉపాధ్యక్షులు అభి, కోశాధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యత

నష్టపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్తుల తరపున జానీ భాషా, సి.వి.రావు లేవనెత్తిన 5 ప్రధాన అంశము లపై సంబందిత రెవిన్యూ, పంచాయతి రాజ్,సర్వే, వ్యవసాయ, ఉద్యాన మరియు హౌసింగ్ తదితర శాఖలతో కమిటిని ఏర్పాటు చేయడం జరిగందని, కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదికను 10 రోజులలో అందించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. నివేదిక ఆధారముగా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కంపెనీల యజమాన్యాల ప్రభుత్వ అధికారులకు సహకరించాల న్నారు. మెడికల్ క్యాంపులు ఆయా గ్రామాలలో నిర్వహించాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. కంపెని యాజమాన్యాలు ఆయా ప్రాంతాలలో రైతులు పండిస్తున్న పంటలపై అధ్యయనం చేయాలన్నారు. యస్.పి.కంచి శ్రీనివాసరావు మాట్లాతూ పరిశ్రమల యానమాన్యం స్థానిక ప్రజల మనసు దోచుకొనే విధంగా పలు చర్యలు చేపట్టాలని అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా చూడాలన్నారు. గ్రామస్తులలో నమ్మకం ఏర్పడేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే,జిల్లా రెవిన్యూ అధికారి మురళి, గురజాల రెవిన్యూ డివిజినల్ అధికారి మురళీ, జిల్లా పరిశ్రమల అధికారి రవీంద్ర, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి నజీన బేగం, జిల్లా పంచాయతి అధికారి భాస్కర రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి మురళి,ఉద్యాన వన శాఖాధికారి రమణారెడ్డి, హౌసింగ్ శాఖ పి.డి. వేణుగోపాల రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా రహిత జిల్లా లక్ష్యంగా 'నవోదయం 2.0'

ఆయన మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యంగా తిరువూరు డివిజన్‌లో అక్కడక్కడా కొన్ని గ్రామాల్లో నాటుసారా ఆనవాళ్లు కనిపిస్తున్న ఈ నేపథ్యంలో సారా తాగితే అధోగతి..మానితే పురోగతి నినాదంతో నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నామన్నారు. మొదటి దశ నవోదయం మంచి ఫలితాలును ఇచ్చిందని..ఇదే స్ఫూర్తితో పూర్తి నిర్మూలన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0ను ప్రారంభించినట్లు తెలిపారు. గుర్తించిన ప్రతి గ్రామంలోనూ, మండలంలోనూ ప్రత్యేక కమిటీలు ఏర్పాటుతో పాటు జిల్లాస్థాయి కమిటీ కూడా సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నాటుసారాను ఓ వ్యాపారంగా మార్చుకున్న వారిపై చట్టపర చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. జీవనోపాధి కోసం నాటుసారా కాస్తున్న వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు దిశగా నడిపించి చేయూతనందించనున్నట్లు తెలిపారు. తిరువూరు డివిజన్‌లో అయిదు గ్రూప్-ఎ గ్రామాలు(నాటుసారా కాయడం, అమ్మడం) ఉన్నాయని, 9 గ్రూప్-బి గ్రామాలు (నాటుసారా తయారీ) ఉన్నాయన్నారు. జిల్లాలో ఎ.కొండూరు, విసన్నపేట, గంపలగూడెం, రెడ్డిగూడెం మండలాల పరిధిలో 26 గ్రామాలను గుర్తించి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడా నాటుసారాను తయారు చేయడం లేదా విక్రయించే కార్యకలాపాలు లేకుండా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ ఇలా వివిధ శాఖల సమన్వయంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాజాత ప్రదర్శనలతో పాటు ప్రత్యేక పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ వై.శ్రీనివాసచౌదరి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, వివిధ మండల కమిటీల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విలీనం తిప్పలు!

పాఠశాల గత ప్రభుత్వ విధానాల కారణంగా మూతబడింది. ఇక్కడ చదువుతున్న పలువురు విద్యార్థులు సమీపంలోని ఎస్టీ కాలనీ మండలపరిషత్తు పాఠశాలలో చేరారు. కొద్దికాలానికే ఇక్కడ 3,4,5 తరగతుల విద్యార్థులను ఈ బడికి సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలకు బదలాయించింది. ఈ ఏడాది వచ్చిన కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వం తప్పులు సరిచేస్తామని ప్రకటిస్తూనే అక్కడ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను అక్కడి నుంచి మరికొంత దూరంలో ఉన్న తిరుపతమ్మపేట మండలపరిషత్తు పాఠశాలకు పంపేందుకు నిర్ణయం తీసుకుంది. ఇదే పరిస్థితి వివిధ ప్రాంతాల్లోని పలువురు విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. బీసీ కాలనీ మండలపరిషత్తు పాఠశాలలో గత ఏడాది 3వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు జడ్పీ ఉన్నత పాఠశాలకు వచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ ఏడాది నాల్గవ తరగతి చదువుతున్న తమను తిరిగి తమ సొంత ప్రాంతంలోని పాత బడికి పంపనుందనే ప్రచారం తొలినాళ్లలో జరిగితే ఆశపడినా, ప్రస్తుతం వారిని వారు గతంలో చదివిన బడికి కాకుండా మరింత దూరంలో ఉన్న తిరుపతమ్మపేట పాఠశాలకు పంపేందుకు నిర్ణయించారు. మండలంలోని పేరబత్తుల ఎస్సీవాడ, మిట్టగూడెం తదితర కొన్ని గ్రామాల్లోని విద్యార్థులు సమీపంలోని మరో గ్రామానికి వెళ్లి చదువుకోవలసిన పరిస్థితి తలెత్తుతోంది. ఐదేళ్లకోసారి మారే ప్రభుత్వాలు తమను ఏడాదికో బడికి మారుస్తూ సంస్కరణలు చేస్తున్నామంటూ ప్రకటనలివ్వటం పలువురు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆగ్రహం తెప్పిస్తోంది.

విలీన ప్రక్రియలో వింతలీలలు...

విస్సన్నపేట మండలంలో పాఠశాలల విలీన ప్రక్రియలో పలు వింతలు చోటు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొండపర్వ, తెల్లదేవరపల్లి మండలపరిషత్తు యూపీ స్కూళ్లను వచ్చే విద్యాసంవత్సరం ఉన్నత పాఠశాలలుగా మార్పు చేశారు. ఉన్నత పాఠశాలగా మార్చిన బడిని మోడల్ పాఠశాలగా మార్చే అవకాశం లేదంటూ కొండపర్వ గ్రామంలో ఉన్న ఎస్సీవాడ పాఠశాలను మోడల్ పాఠశాలగా మార్చి కొనసాగిస్తున్నారు. తెల్లదేవరపల్లిలో మాత్రం ఉన్నత పాఠశాలే మోడల్ పాఠశాలగా మార్పు చేశారు. తెల్లదేవరపల్లి ఎస్టీ కాలనీ బడిని మోడల్ పాఠశాలగా మార్పు చేసి, అభివృద్ధి చేయాలని ఆప్రాంత గిరిజనులు, గ్రామస్తులు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు మాత్రం కొండపర్వకు ఒకలా తెల్లదేవరపల్లికి మరోలా ఊరికో రూలు అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవటంతో విద్యార్థుల తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. ఈ విషయమై పూర్తి వివరాలు తెలపాలని విస్సన్నపేట ఎమ్మీవో-2 సుధాకర్ నుంచి తెలుసుకునే ప్రయత్నం చేయగా విద్యాశాఖకు సంబంధించిన ఎటువంటి సమాచారం పత్రికలకు ఇవ్వరాదని తమశాఖ జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించినట్లు తెలపటం విశేషం.

పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లాలో పారిశ్రామికవాడలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, సింగిల్ విండో పద్ధతిపై పరిశ్రమల ఏర్పాటుకు తక్షణ అనుమతులు, రాయితీలు కల్పించాలని, వచ్చే సమావేశం నాటికి పెండింగ్ దరఖాస్తులన్నీ పరిష్కరించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ప్రజాసమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాలులో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జిల్లా కలెక్టర్ డీకె.బాలాజీ ఆధ్యర్యంలో మంగళవారం జరిగింది. ఈ మావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబందించి డిపార్ట్‌మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిబందనల ప్రకారం వసతులు కల్పించాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్. వెంకట్రావు, జెడ్పీ సీఈఓ కన్నమనాయుడు, డిఆర్‌డిఏ పిడి వై. హరిహరనాథ్, ఎల్‌డి ఎం. రవీంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, అగ్నిమాపక, మత్స్య తదితర శాఖల అధికారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల సూచనలు పాటించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు స్వీకరించటానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి నెల సమావేశం నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి డాక్టర్ తాతా సేవాకుమార్, బహుజన సమాజ్ పార్టీ నుంచి చిరతనగండ్ల వాసు, భారతీయ జనతా పార్టీ నుంచి పద్మనాభరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి బిళ్లా సునీల్ కుమార్, తెలుగుదేశం పార్టీ నుంచి కంచర్ల శివరామయ్య, జనసేన పార్టీ నుంచి సీహెచ్ త్రినాధ్ రావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాలు రూపొందించటాన్ని మరింతగా మెరుగుపర్చాలన్న ఉద్దేశంతో జిల్లా ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి నెల సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు స్వీకరించాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లాలో ప్రతి నెల మొదటి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపిన పలు అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు కార్డులకు డోర్ నెంబర్లు సక్రమంగా ఉండేలా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్‌కే ఖాజా వలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, లక్ష్మీకుమారి, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

సచివాలయాల్లో ఏఎన్ఎంపై నిర్లక్ష్యం వైఖరి

20న మంగళగిరిలో భారీ ధర్నా...

విశాలాంధ్ర-విజయవాడ: గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఏయన్‌యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వ్యవహారిస్తోందని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఏయన్‌యం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు పీ లీలావతి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. ప్రాథమికమైన వైద్య సేవలను అందించాల్సిన అవసరమున్నా, సచివాలయాల్లో అనేక ఆరోగ్యేతర విధుల్లోకి పంపడం వల్ల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కేవలం ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలకే పరిమితం కావాలని ఆరోగ్యశాఖ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.అయినప్పటికీ ఇతర పనులను మునిసిపల్ కమిషనర్లు బలవంతంగా మోపుతున్నారని తెలిపారు. ఈ తప్పుడు విధానాన్ని వ్యతిరేకిస్తూ మార్చి 20న మంగళగిరిలో భారీ ధర్నా నిర్వహించనున్నామని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏయన్‌యంలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనలు ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు.

కనుమరుగవుతున్న మానవ సంబంధాల విలువలు : ప్రొఫెసర్ సురేష్

విశాలాంధ్ర-విజయవాడ: ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాల విలువలు కనుమరుగవుతున్నాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్ కళాశాల ప్రిన్సిపల్ యం సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. విభాగాధిపతి యం త్రిమూర్తిరావు ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగం నందు మంగళవారం ప్రపంచ సామాజిక బాధ్యత దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యం సురేష్ విలువలను పునర్మించడంలో సామాజిక పని విద్యార్థుల భాధ్యతల గురించి క్షుణ్ణంగా వివరించారు. మానవసేవే మాధవ సేవ అనే లోకోక్తి ఉదహరిస్తూ మానవ సేవను కేవలం సామాజిక పని విద్యను అభ్యసించేవారు మాత్రమే నిర్వహించగలరని తెలిపారు. మాజీ విభాగాధిపతి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక భాధ్యతలను నిర్వహించడంలో సామాజిక పని విద్యార్థులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్ మాట్లాడుతూ విద్యా సంబంధమైన విలువల పరంగా సామాజిక పని విభాగం ఎప్పటికప్పుడు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రొఫెసర్ యం త్రిమూర్తి మాట్లాడుతూ సామాజిక బాధ్యత, ఆశయాలను గురించి సుదర్గీంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె ధనలక్ష్మీ, డాక్టర్ పి రాజా కుమార్, డాక్టర్ ఎస్ రాజశేఖర్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Change of Surname

I, **DUDDALA VEERANJANEYULU** (OLD NAME) S/O DUDDALA VENKATE SWARLU RESIDENT OF 54-16-15A, FLAT NO. 504, JMD TWINS, LOYOLA COLLEGE ROAD, VIJAYAWADA - 520008, NTR DISTRICT, AP. I HAVE CHANGED MY SURNAME **DUDDELA VEERANJANEYULU** (NEW NAME) S/O DUDDELA VENKATESWARLU HERE AFTER MY NAME IS KNOWN AS **DUDDELA VEERANJANEYULU** (NEW NAME) S/O DUDDELA VENKATESWARLU

విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

బుధవారం 19 మార్చి 2025 8 పేజీలు

విలీనం తిప్పలు!

- ఏడాదికి ఎన్ని బడులు... ఏంటి సారూ..ఇది...?
- పాఠశాలలు మూసివేయడంతో విద్యార్థుల అవస్థలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

విస్సన్నపేట ఎస్టీ కాలనీ ప్రభుత్వ పాఠశాల

"విస్సన్నపేట ఎస్సీవాడకు చెందిన నేను గతేడాది 3వ తరగతి వరకు సీఎస్ఐ బడిలో చదువుకున్నాను. ఎయిడెడ్‌లో ఉందంటూ ఈ బడిని మూసివేశారు. దీంతో కొంత దూరంలోని ఎస్టీ కాలనీ మండలపరిషత్తు పాఠశాలలో చేరాను. అక్కడ 3, 4, 5 తరగతులు రద్దు చేశామంటూ జడ్పీ పాఠశాలలో చేర్చారు. నాల్గవ తరగతి చదువుతున్న నన్ను ఇప్పుడు నిబంధనలు మారాయంటూ అక్కడి నుంచి తిరుపతమ్మపేటలోని పాఠశాలకు వెళ్లమంటున్నారు. ఇది విస్సన్నపేటలో నాల్గవ తరగతి చదువుతున్న ఒక చిన్నారి ఆవేదన.."

విశాలాంధ్ర-విస్సన్నపేట : విద్యావ్యవస్థను గాడిన పెట్టే దిశగా సంస్కరణలు అమలు చేస్తున్నాం ఇది గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పిన మాటలు. గత ప్రభుత్వం తొలినాళ్లలో నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ బడులను సుందరంగా తీర్చిదిద్దినా, అక్కడి విద్యార్థులను దూరప్రాంతంలో ఉన్న పాఠశాలలకు బదలాయించింది. నేటి ప్రభుత్వం తిరిగి నాడు బదలాయించిన విద్యార్థులను తిరిగి మరో పాఠశాలకు పంపుతూ నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రతి ఏటా వివిధ ప్రాంతాల్లోని బడుల్లోకి మారుతూ విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యాలయాల విలీన ప్రక్రియ చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ దిశగా ఇప్పటికే గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు, అభ్యంతరాలతో కూడిన ముసాయిదాలను పంపాలని మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలివ్వగా, పలు మండలాల్లో వీటిని ఎమ్మీవోలు ఉన్నతాధికారులకు పంపారు. గత ఏడాది ఒక బడి నుంచి మరో బడికి వచ్చిన తాము విలీన ప్రక్రియ నేపథ్యంలో ప్రస్తుతం ఇక్కడి నుంచి ఏ బడికి వెళ్లబోతున్నామనే ఆలోచనలతో విద్యార్థుల లేత మనస్సులు గందరగోళ పరిస్థితికి గురవుతున్నాయి. విస్సన్నపేట ఎస్సీవాడలో తొలినుంచి కొనసాగుతున్న సీఎస్ఐ ఎయిడెడ్ -మిగతా 2 లో ...

పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి

కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

2

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : బుధవారం సా॥ : 6:23
సహారి : గురువారం ఉ॥ : 4:56

జర్మనీలోని మేయర్‌కు సీపీఐ నేతల అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర - దాచేపల్లి : జర్మనీ దేశంలోని ఆల్క్ బ్యాగ్ ల్యాండ్ సిటీకి మేయరుగా ఎన్నికైన డాక్టర్ గుజ్జుల రవీంద్రారెడ్డి ఇండియాకు వచ్చారు. దీనిలో భాగంగానే మంగళవారం హైదరాబాద్ వచ్చిన ఆయన -మిగతా 2 లో ...

ఐఐటి మెడికల్ అకాడమీని కొనసాగించాలి

అకాడమీ మూసివేతను వ్యతిరేకిస్తున్నాం : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్

విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్): ఈడుపుగల్లు ఐఐటీ మెడికల్ అకాడమీ మూసివేస్తూ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం సాయి కుమార్ అన్నారు. మంగళవారం దాసరిభవన్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర ముఖ్య నాయకుల సమావేశం ఎస్ రంజిత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సాయికుమార్ పాల్గొని మాట్లాడుతూ 600మంది వున్న మొదటి సంవత్సర విద్యార్థుల విద్యా భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని అన్నారు. వాస్తవ కారణాలను కప్పిపుచ్చి వందలాది మంది పేద , మధ్యతరగతి విద్యార్థినీలు విద్య అభ్యసిస్తున్న మెడికల్ అకాడమీ -మిగతా 2 లో ...

ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యత

కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : భవ్యా, చెట్టినాద్ సిమెంట్ ఫ్యాక్టరీలు ఏర్పాటుకై పొలాలు ఇచ్చిన రైతు కుటుంబములో అరుహులైన వారికి విధిగా ఉపాధి కల్పించి స్థానికులకు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ .పి.అరుణ్‌బాబు ఆయ కంపెనీ ప్రతినిధులను కోరారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని ప్రజా పిర్యాదుల పరిష్కార హాలులో భవ్యా, చెట్టినాద్ సిమెంట్ ఫ్యాక్టరీలు, గ్రామస్తులు, అధికారులతో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు యస్పి. కంచి శ్రీనివాసరావుతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా అబివృద్దికి పరిశ్రమల అవసరం చాలా ముఖ్యమన్నారు. పరిశ్రమలకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. భవ్యా, చెట్టినాద్ సిమెంట్ పరిశ్రమలు ఉన్న తంగేడ, పెదగార్లపాడు ప్రదేశాలలోని పొలాలు రైతులు -మిగతా 2 లో ...

నాటుసారా రహిత జిల్లా లక్ష్యంగా 'నవోదయం 2.0'

సమష్టి భాగస్వామ్యంతో నాటుసారాను అరికడదాం

విస్తృత అవగాహన కార్యక్రమాలు : కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గ్రామాన్ని, మండలాన్ని, జిల్లాను తద్వారా రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా మార్చేందుకు సమష్టి భాగస్వామ్యంతో నాటుసారాను సమాజం నుంచి దూరం చేసే లక్ష్యంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. తిరువూరులో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన నవోదయం 2.0 కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అధికారులతో కలిసి ప్రత్యేక ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో ...

రాజకీయ పార్టీల సూచనలు పాటించాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ

2

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్క్యులర్ 1214 ను తక్షణమే రద్దు చేసి భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను పునరుద్ధరించి పథకాలను అమలు చేయాలని కోరుతూ మంగళవారం కార్మిక శాఖ మంత్రిని తన కార్యాలయంలో ఐఎఫ్‌టీయూ, బీసీడబ్ల్యూయు సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తెరిచేందుకు కృషి చేస్తున్నామని త్వరలోనే సంక్షేమ బోర్డును అమలు చేసి సంక్షేమ పథకాలను కుడా అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకొని 36 రకాల వృత్తులలో 35 లక్షల మంది కార్మికులు ఆ కార్మికుల పై ఆధారపడిన 35లక్షల కుటుంబాలు ఈరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు గడిచిన 6 సంవత్సరాలుగా పనిచేస్తూ ప్రమాదాల బారినపడ్డ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి రావాల్సిన నష్టపరిహారాలు రాకపోవడంతో ప్రమాదాల గురైన కార్మికులపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడ్డాయి ప్రస్తుత అధికార ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భవన నిర్మాణ కార్మికులకు ఉచిత ఇసుక సంక్షేమ బోర్డును అమలు చేస్తామని హామీ ఇచ్చారు అట్లాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఎన్నికలకు ముందు భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకి కోటి రూపాయలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం గురించి ఆలోచనే లేదన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి కొప్పుల కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజ్ సమస్యలు లేకుండా చూడండి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించే డ్రెయినేజ్ సమస్యలు లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా 2వ డివిజన్ కార్పొరేటర్ అంబటి పూడి నిర్మల కుమారితో కలిసి బెత్లెహేమ్ నగర్, మాచవరం వద్దగల యర్రం వారి వీధి ప్రాంతాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి డ్రెయినేజ్ సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, కొండ ప్రాంతాల్లో క్వారీల్లో నీటి నిల్వలు ఎప్పటికప్పుడు తొలిగించాలని, క్వారీ పిట్లకు మూతలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొక్వాల్, జోనల్ కమిషనర్ కె.షమ్మీ, ఇన్‌ఛార్జి సీఎంఓహెచ్ డాక్టర్ సురేష్‌బాబు, ఈఈ సామ్రాజ్యం, ఏపీసీ మోహన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం : విప్ తంగిరాల సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ:- కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తోందని సభ్యత్వం తీసుకున్న కోటి మందికి రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్న ఏకైక పార్టీ ఒక తెలుగుదేశం పార్టీయే అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం సభ్యత్వ కార్డులను లబ్ధిదారులకు ఆమె అందజేశారు. దేశంలోనే ఏ పార్టీకి లేనంత కార్యకర్తల బలం ఒక తెలుగుదేశం పార్టీకే ఉందని కోటి మంది సభ్యత్వం కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, సత్యం,బాబూరావు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు

అన్నార్తులకు ఆకలి తీర్చడమే కూటమి లక్ష్యం : కృష్ణకుమారి

విశాలాంధ్ర-నందిగామ:- అన్నార్తులకు ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు మంగళవారం స్థానిక రైతు బజార్ ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆమె స్థానిక కూటమినేతలతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, ఉపాధ్యక్షులు కొప్పాకుల శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, సాయిబాబు,క్యాంటీన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

తెల్లదేవరపల్లిలో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తెల్లదేవరపల్లిలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచి రాయల నాగరాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో చిన్న అవుట్‌పల్లికి చెందిన సిద్ధార్థ వైద్య విద్యాలయానికి చెందిన వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని, సేవలందించారు. సుమారు 70మంది రోగులు ఈ శిబిరానికి హాజరవ్వగా, వారికి వివిధ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పారిశుధ్య కార్మికుల కొరత

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: కొన్ని రోజులుగా చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలకు పారిశుధ్య కార్మికుల కొరత సమస్యగా మారింది. ప్రస్తుతం కాంట్రాక్టు విధానంలో ఉన్న పనివారు రహదారులను శుభ్రం చేసే పనులు చేస్తుండగా, వీధుల్లో తిరిగి తోపుడుబండ్లపై చెత్తను చేరవేసేవారు కరవయ్యారు. పంచాయతీలో ఈ పనులు చేసేందుకు ఆసక్తి కలిగినవారు తమను సంప్రదించాలని, నూతనంగా పనులు కల్పిస్తామని పంచాయతీ కార్యనిర్వహణాధికారి హరికృష్ణ కుమార్ ప్రకటించారు.

భానుడి ప్రతాపానికి ప్రజలు బేజారు

విశాలాంధ్ర -పమిడిముక్కల: వేసవి కాలం రాక మునేపే ఎండలు మండుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం ఎండ వేడికి వాహనాలు ప్రక్కకు పెట్టి వాహన చోదకులు చెట్ల నీడకు చేరుకున్నారు. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిపై మంటాడ నుండి పామర్రు వరకు ఎక్కడా చెట్లు లేకపోవడంతో ప్రయాణికులు యాతన పడుతున్నారు. రహదారి నిర్మాణుష్యంగా మారి ఎండ మావులకు కళ్ళు బైర్లు కమ్ముతున్నాయని వాహనచోదకులు అంటున్నారు.ఇది వరకు రహదారిపై పెద్ద మానులతో చెట్లు ఉండేవని పశువులు మేకలు గొర్రెలు ఎండ సమయంలో నీడ కు చేరేవని అంటున్నారు.బస్సులు కోసం మండే ఎండలో నిలబడాల్సి వస్తోందని విద్యార్థులు వృద్ధులు అంటున్నారు.ఇంకా మే నెల వస్తే ఎలా ఉంటుందో నని ఆందోళన చెందుతున్నామని ప్రజలు అంటున్నారు.

ఎండలకు అప్రమత్తం : డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-కూచిపూడి : ఎండలు విపరీతంగా ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ ఎం శర్మిష్ఠ సూచించారు. కూచిపూడి లోని రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ వైద్యాలయం పరిపాలనాధికారి జొన్నలగడ్డ హనుమకుమార్‌తో వైద్యాలయానికి సంబంధించిన పలు వివరాలతో పాటు శాఖాపరమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జనరల్ మరియు ఆరోగ్యశ్రీ వార్డును సందర్శించి రోగుల విచారించారు.

కొత్తపేటలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-కంచికచర్ల: కొత్తపేటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సబ్సిడీ లో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్లు, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కే.నాగమల్లిక, మండల వ్యవసాయ అధికారి కె. విజయకుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-గన్నవరం : రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గన్నవరం తాలూకా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహన్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ శివ ప్రసాద్‌కు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహన్ రావు, కార్యదర్శి దాదా సాహెబ్ వల్లి, నందం బసవేశ్వర్ల రావు,కోటేశ్వరరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

సబ్సిడీరుణాలకు దరఖాస్తులు : ఎంపీడీఓ

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై వివిధ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తులను ఈనెల 22 లోపుగా అందజేయాలని మొవ్వ ఎంపీడీవో జె విమాదేవి మంగళవారం పేర్కొన్నారు. కాపు వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో మండలంలో 10 యూనిట్లకు 50% సబ్సిడీ చొప్పున 34 లక్షల విలువగల రుణాలు కేటాయించారని అన్నారు. నిడుమోలులో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే జనరిక్ మందుల షాపుకు 50% సబ్సిడీ మీద ఎనిమిది లక్షల రుణం అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఎం ఎస్ ఎంఈ పథకం ద్వారా కాజ, పెదపూడిలలో కూడాజనరిక్ మందుల షాపు ఏర్పాటుకు50% సబ్సిడీపై ఎనిమిది లక్షల రూపాయల చెప్పున నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీ అందజేస్తున్నట్లు వివరించారు. బీసీ కార్పొరేషన్ తరపున సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా ఉపాధి కోసం 81 లక్షలతో 43 యూనిట్లు మంజూరు కాగా 50 శాతం సబ్సిడీ ద్వారారుణాలు అందిస్తామని ఆమె తెలిపారు శాలివాహనులు (కుమ్మరి)కు రూ.6 లక్షలతో రెండు యూనిట్లు మంజూరు కాగా 50% సబ్సిడీ చొప్పున కాజ, మొవ్వలలో ఒక్కొక్కటి ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ఈ డబ్ల్యు ఎస్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకానికి 7 యూనిట్లు మంజూరైనాయని తెలిపారు.

వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో తీర్మానం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదించటమే కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రం యూనిట్‌గా తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మాదిగ జాతి పక్షాన ఎమ్మార్పీఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ తెలిపారు.మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో మాల,మాదిగలకు న్యాయం చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి, అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు రాజీవ్ మిశ్రా కమిషన్ ను ఏర్పాటు చేశారు. ఏకసభ్య కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి 4 వేల మంది నుంచి వినతిపత్రాలు స్వీకరించింది. అన్ని మాల, మాదిగ సంఘాలతో సమావేశాలు నిర్వహిం చింది. మాల, మాదిగ ప్రజాప్రతినిధుల అభిప్రా యాలూ స్వీకరించి ప్రభుత్వానికి నివేదిక అందించింది. గతంలో రామచంద్ర కమిషన్ వేసి సీఎం చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారు. దీంతో అప్పట్లో 25 వేల మందికి మాదిగ, మాదిగ ఉపకులాలకు ఉద్యోగ అవకా శాలు దక్కాయి అన్నారు. భవిష్యత్తు కార్యచరణను చర్చించుటకు అత్యవసరంగా ఈ నెల 21న ఎమ్మార్పీఎస్ ఉద్యమ పురిటిగడ్డ మాదిగల పోరాట క్షేత్రం ఈదుమూడిలో అత్యవసర రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్లు మానికొండ శ్రీధర్ మాదిగ, పానుగంటి షాలెం రాజు మాదిగ, ఏటుకూరి విజయకుమార్ మాదిగ, గుండాల ఆనంద్ మాదిగ, కొమరోల శ్రీనివాస్ మాదిగ, లంకా బుజ్జమ్మ మాదిగ, చంద్ర లీల మాదిగ, జయరాజ్ మాదిగ, మనోజ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : ఆర్టీసీ డిపో ప్రాంగణంలో మంగళవారం మండల తహశీల్దార్ గోపాలకృష్ణ మజ్జిగ పంపిణీ చేశారు. పెరుగుతున్న ఎండ వేడిమిని దృష్ట్యా డిపో మేనేజర్ సిబ్బందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ కార్మికుల కోసం డిపో మేనేజర్ ఈ కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు. ఆర్‌టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ ఎరువులు వాడాలి

విశాలాంధ్ర-తాడికొండ : రైతులు కృత్రిమ ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించాలని జీవీఎస్ కో ఆర్డినేటర్ నళిని కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం మారీ సంస్థ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు గురించి రైతులకు అవగాహన కల్పించారు. సంఘ ప్రాధాన్యత, విలువలు, ఉపయోగాలు, పంట ఉత్పత్తి, సస్యరక్షణ చర్యలు, విత్తనాలు, ఎరువులు వాడకం, గిట్టుబాటు ధర తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో మధు మూర్తి, జిగీష, సింజూష, రైతులు పాల్గొన్నారు.

రూ.లక్షల కోట్లు వినియోగించకపోవడం కేంద్రం అసమర్థతే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అనేక రకాల సెస్‌లు, సర్‌ఛార్జీల పేరిట వసూలు చేసిన ఆరు లక్షల కోట్ల రూపాయలను రాష్ట్రాలకు ఇవ్వకుండా..ఏవిధంగానూ ఉపయోగించకుండా వదిలేయటం కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు తార్కాణమని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు విమర్శించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'నిరుపయోగంగా సెస్, సర్‌ఛార్జీలు-రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం' అనే అంశంపై మంగళవారం చర్చించారు. ఈ సందర్భంగా విద్యావేత్త ఇ.చంద్రయ్య మాట్లాడుతూ పన్నుల మాదిరిగా కాకుండా నిర్దేశిత అవసరాలు, ప్రయోజనాల రీత్యా విధించే సెస్‌లు, సర్‌ఛార్జీలను కేంద్ర అవసరాల కంటే అదనంగా వసూలు చేశారని, వసూలు చేసిన మొత్తాన్ని వినియోగించకుండా వదిలేశారని సాక్షాత్తు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రకటించటం రాష్ట్రాలకు ఆగ్రహం తెప్పించే విషయమన్నారు. విశ్రాంత ప్రిన్సిపల్ ముప్పాళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పన్ను రూపేణా వసూలు చేసే ప్రతి వంద రూపాయిల్లోనూ 11 రూపాయలు సెస్, సర్‌ఛార్జీలేనని, కేంద్రం ఆదాయంలో సెస్‌ల వాటా పెరుగుతూ పన్నుల వాటా తగ్గుతుండటంతో రాష్ట్రాలకు దక్కాల్సిన దానిలో కోత పడటం మొదలైందన్నారు. సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం, విద్యావేత్త సింగరయ్యలు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల ఆనందోత్సవాలు

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్లూమ్ కార్మికులకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజేస్తామని తీర్మానించడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ గుంటూరు పార్లమెంట్ టీడీపీ పద్మశాలి సాధికార సమితి సభ్యుడు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం మంగళగిరి రెండు రామ మందిరాల వద్ద చేనేత మగ్గాల షెడ్‌లో చేనేత కార్మికులు బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ముఖ్యఅతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ కాండ్రు శ్రీనివాసరావు, తెలుగు మహిళా నాయకురాలు వింజమూరి ఆశాబాల హాజరయ్యారు. మగ్గాల షెడ్‌లో ఏర్పాటు చేసిన కేక్‌ను వారు కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. యువగళం పాదయాత్రలో చేనేత, పవర్లూమ్ కార్మికులకు ఉచిత విద్యుత్ అందజేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని, లోకేష్ చేనేత కార్మికుల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. లోకేష్ చేనేత కార్మికులకు అవసరమైన రాట్నాలు వంటి పరికరాలు అందించడంతోపాటు ఆటోనగర్‌లో వీవర్స్‌శాల ఏర్పాటు చేసి కార్మికులకు చేనేతలో నైపుణ్యత శిక్షణ ఇప్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ పద్మశాలి సాధికారిక సభ్యులు నందం బాబురావు, వంగర పెద లక్ష్మయ్య, జంజం వెంకట సుబ్బారావు, దేశం నాయకులు గోవాడ దుర్గారావు, వాకా మాధవ గౌడ, రుద్ర మురళి, తన్నీరు కృష్ణ, గోసాల రాఘవ, కొల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

అనేక అంశాలపై చర్చించిన మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కార్యాలయంలో మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కృష్ణవేణి నేతృత్వంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ ప్రభుత్వం ఎస్సీ వర్గానికి సంబంధించిన విషయాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల గురించి నియోజకవర్గాలకు సంబంధించిన నాయకులతో కలిసి చర్చించారు.

సునీత సురక్షితంగా భువికి చేరాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సునీత విలియమ్స్ అంతరిక్షం నుంచి ఆరోగ్యంగా సురక్షితంగా భువికి చేరాలని చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. ఈ మేరకు ఆమెకు ఉత్తరం రాసినట్లు ఆయన వెల్లడించారు. సునీత విలియమ్స్ నమ్మకం అచంచలమైందని, ఆమె ధైర్యసాహసాలు అమోఘమని కొనియాడారు. ఆమెతో బుచర్ విల్ మోర్ సురక్షితంగా రావాలని కోరుకున్నారు.

అంగన్వాడి సహాయకురాలికి పదోన్నతి

విశాలాంధ్ర-మాచర్ల : నియోజకవర్గ పరిధిలోని వెల్దుర్తి మండలం ఉప్పలపాడు -1 అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న సహాయకురాలికి కార్యకర్తగా పదోన్నతి లభించినట్లు ఐసిడిఎస్ అధికారి మంగళవారం తెలిపారు.

రెండో రోజు స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం

విశాలాంధ్ర-మంగళగిరి : స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమాన్ని మంగళగిరి పట్టణం 3వ వార్డులోని గండాలయ్యపేట, ఘాట్ రోడ్డు, కరెంట్ ఆఫీసు, వెంకటేశ్వరస్వామి గుడి, ప్రాంతాలలో అధికారులు, కూటమి నాయకులు నిర్వహించారు. స్వచ్ఛ మంగళగిరిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రోడ్డు వెంబడి, పొదల్లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్‌ను, మురుగుకాలువల్లోని వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఎంటీఎంసీ కమిషనర్ ఎస్.అలీం బాషా మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఎంటీఎంసీని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం ద్వారా 30 రోజుల పాటు అన్ని సచివాలయాల పరిధిలోని చెత్తను పూర్తిగా తొలగించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ప్రతిరోజూ తడి, పొడి చెత్తను వేరు చేసి కార్పొరేషన్ తరపున తమ నివాస ప్రాంతాలకు చెత్తసేకరణకు వచ్చే వాహనాలకు అందించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకంతో భవిష్యత్తులో మానవాళికి ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అదనపు కమిషనర్ కె.శకుంతల, సెక్రటరీ ఎం.దివ్య కుమారి, అసిస్టెంట్ ఇంజనీరు కుమారి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సుస్మిత, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఆర్.ఇందు, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, గోవాడ దుర్గారావు, నగరపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దక్షిణామూర్తికి 'రాజారామ్' పురస్కారం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అమరజీవి పరుచూరి రాజారామ్ 85వ జయంతి సభ, సాహితీ సత్కార సభ గుంటూరు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. సభకు అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ అధ్యక్షత వహిస్తూ పరుచూరి రాజారామ్ 'పాపులర్ సైన్స్' రచనలను ప్రజల దగ్గరకు తొలిసారి తీసుకువచ్చారని అన్నారు. అవయవాల ఆత్మకథ వంటి తొలి పాపులర్ పుస్తకాన్ని అందించడమే కాకుండా నవల, కథ, వ్యాసం ప్రక్రియలన్నింటిలోనూ తనదైన శైలిలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. డయాబెటిక్ మీద అనేక పరిశోధనా వ్యాసాలు రాసి జనానికి మేలు చేసిన దక్షిణామూర్తికి రాజారామ్ సాహిత్య పురస్కారం అందించడం ఆనందకరమని అన్నారు. అరసం జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ ఆప్తవాక్యం పలుకుతూ అభ్యుదయ రచయితల సంఘం వైపుగా నా ప్రయాణాన్ని తీర్చిదిద్దిన పరుచూరి రాజారామ్ చిరస్మరణీయులన్నారు. యువతను ముందుకు నడిపిన ఆదర్శమూర్తి పరుచూరి అని కొనియాడారు. యువతను ఆదరించి వారి సాహిత్య ప్రయాణానికి మార్గదర్శకంగా ఉన్నారని చెప్పారు. అరసం 6వ మహాసభల ప్రధాన కార్యదర్శిగా రాజారామ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. గుంటూరు అరసంకి చిరునామాగా నిలుస్తుందనటంలో ఏమాత్రం సందేహం లేదని అన్నారు. పాపులర్ సైన్స్‌కి సంబంధించి రాజారామ్ చేసిన కృషి చరిత్రలో నిలబడే కృషి అని అన్నారు. వారు చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ ఈ సాహిత్య పురస్కారాన్ని అందించినందుకు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సత్కార ప్రదాత పరుచూరి అజిత మాట్లాడుతూ పరుచూరి రాజారామ్ అందించిన స్ఫూర్తితో ఇప్పటికి 22 ఏళ్ళుగా ఆయన పేరిట ఇలాంటి కృషి కొనసాగిస్తున్నామని చెప్పారు. స్వీకర్త దక్షిణామూర్తి మాట్లాడుతూ రాజారామ్ పేరు మీద ఉన్న పురస్కారం నాకు రావటం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. దశాబ్దాల నుంచి చదవటం అలవాటైన నాకు 73 నుంచి జీవితానికి అవసరమైన సైన్సు వ్యాసాలను రాయటం, ప్రచురించడం చేస్తూ వచ్చానన్నారు. అవి సమాజానికి ఉపయోగపడితే లక్ష్యం నెరవేర్చినట్లేనని అనుకున్నానన్నారు. సత్కారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సభకు ఉమ్మడి గుంటూరు జిల్లా అరసం ప్రధాన కార్యదర్శి కోసూరి రవికుమార్ స్వాగతం పలుకగా సభను చెరుకుమల్లి సింగా, శరత్‌చంద్ర తదితరులు నిర్వహించారు. పలువురు అభిమానులు, సాహిత్యాభిలాషులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రస్తుతం సమాజంలో చిన్నా పెద్దా తేడా లేకుండా సామాజిక మాధ్యమాల వినియోగం జీవితంలో భాగమయ్యాయని, అయితే కొంత మందికి సోషల్ మీడియాపై పూర్తిగా అవగాహన లేకపోవటంతో కొందరు దీనిని చెడుగా వినియోగించటం వలన తీవ్ర ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుందని కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ సూచించారు. మంగళవారం తాడేపల్లి మండలంలోని ప్రాతూరు గ్రామంలో కెఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వలంటీర్లు ఇంటింటికి తిరిగి మహిళలు, చిన్నారులకు ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రామ్, వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాలపై అవగాహన లేకపోవటంతో వాటి ద్వారా లైంగిక వేధింపులకు గురికావాల్సి వస్తుందని అవగాహన కల్పించారు. మానసిక క్షోభకు గురవుతున్నారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.జోనీతిన్ వివరించారు. సరైన అవగాహన లేకుండా సోషల్ మీడియాలో ఖాతాలు తెరవకూడదని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, మెసేజ్‌లు పంపకూడదని, ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి అసత్యాలు ప్రచారం చేసినా, ఒక వేళ వాటిని దుర్వినియోగం చేస్తామని బెదిరించినా, వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథి, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖర రావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్, ఏఐ డీఎస్ విభాగాధిపతి డాక్టర్ తిరుపతిరెడ్డి తదితరులు అభినందించారు.

గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలు
ప్రతీ ఒక్కరి బాధ్యత: విజయలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆడపిల్లల నిష్పత్తిని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డిఎంహెచ్ఓ)అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మీ పేర్కొన్నారు. స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలు-జెండర్ వైలెన్స్‌పై ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రు నిర్వాహకులు, వైద్యులకు, జిల్లా మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ సభ్యులు, సలహా సంఘ సభ్యులకు, ప్రసూతి వైద్యనిపుణులకు అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ ఆడపిల్లలను ఆదరిస్తే..అవకాశాలు కల్పిస్తే వారు అన్ని రంగాలలో ఎదుగుతారన్నారు. డాక్టర్ పి.జయంతి స్కానింగ్ సెంటర్లు నిర్వహించాల్సిన రిజిస్టర్లు, జిల్లాకు పంపవలసిన రిపోర్టులు, పాటించవలసిన నియమాలు, ఆడపిల్ల వివక్షతను విడనాడాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేశారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగమణి సీపీఎన్‌డీటీ చట్టాన్ని అతిక్రమిస్తే విధించబడే వివిధ సెక్షన్ల గురించి..శిక్షల గురించి తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ ఎ.శ్రావణ్ బాబు, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఈ. అన్నపూర్ణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ తెనాలి ఎ.జయప్రసాద్, డెమో, సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర–నరసరావుపేట: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు షేక్ దాదా సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ వారు స్థానిక పనస తోటలోని నరసరావుపేట మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్, ఈశ్వర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత షేక్ మీరావలి ఇంటివద్ద, ముస్లిం షాదీ ఖానా వద్ద సోమవారం సుమారు 2,000 మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి నరసరావుపేట ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు, నరసరావుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ షేక్ జిలాని బాషా, నరసరావుపేట డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డా.కడియాల వేంకటేశ్వర రావు, నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు గుప్తా, టిడిపి నాయకులు వాసిరెడ్డి రవి, కొల్లి బ్రహ్మయ్య, కొలిమి రామిరెడ్డి తదితరులు పాల్గొని ప్రారంభించారు. ట్రస్ట్ మెంబర్లు షేక్ కరీం మొహిద్దీన్, మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అయోడిన్ నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర – దాచేపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం రామ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అయోడిన్ లోపం నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. 90 మంది నుంచి మూత్ర నమూనాలు సేకరించారు. అదేవిధంగా వారంతా ఇళ్ళలో వాడుతున్న ఉప్పు నమూనాలను కూడా తీసుకున్నారు. డాక్టర్ అమూల్య, సూపర్ వైజర్లు లక్ష్మయ్య, మేరీకుమారి, ఎంఎల్ హెచ్ పీ షరీఫ్, శివకుమారి, ఏఎన్ఎం అరుణకుమారితో పాటు పలువురు పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర–నూజెండ్ల: వివిధ ప్రభుత్వ పథకాల కింద గృహాలు మంజూరై యూనిట్ విలువ సరిపోక, స్వయంగా అదనపు నిధులు వెచ్చించే అవకాశం లేక నిలిచిపోయిన గృహాలకు అదనపు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఎంపిడివో పావులూరి ఉమాదేవి అన్నారు. మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ పై ప్రత్యేక సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఏఈ మండలంలో వివిధ దశలో నిలిచిఉన్న గృహాల వివరాలు వెల్లడించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం అందించిన రూ. 1,80,000 ఇంటి నిర్మాణానికి సరిపోక చాలామంది లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోలేదని ఇప్పుడు వీటికి అదనంగా బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అందజేస్తారని అన్నారు. మధ్యలో నిలిచిన గృహ నిర్మాణ లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని సూచించారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి ఫొటో ఫ్రేమ్ బహుకరణ

విశాలాంధ్ర–రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన ఇటీవల పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడు ఎన్.రామకృష్ణారెడ్డికి మంగళవారం ఫోటో ఫ్రేమ్ బహుకరణ కార్యక్రమం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి ఫోటో ఫ్రేమ్ బహుకరించారు. ఈ సందర్భంగా చక్రారెడ్డి మాట్లాడుతూ 36 సంవత్సరముల ఉపాధ్యాయ వృత్తిలో రామకృష్ణారెడ్డి ఎందరో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు. రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 22ఏళ్లు ఉపాధ్యాయులు గా పనిచేసి స్కూల్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన శేషజీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు పిడెం హుస్సేన్, పంబా వెంకట్, ముక్కడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంస్కరణలకు నాంది వాట్సాప్ పాలన: జీవీ

విశాలాంధ్ర – వినుకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వాట్సాప్ పాలనలో కొత్త సంస్కరణలకు నాంది పలికినట్లు అయిందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వాట్సాప్ ద్వారానే 400 సేవలు అందించడం ద్వారా దేశంలోనే ఏపీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మంగళవారం అసెంబ్లీలో వాట్సాప్ పాలనపై జరిగిన లఘు చర్చలో జివి మాట్లాడారు. మనమిత్ర ద్వారా ప్రజలకు మంచి మిత్రులుగా సేవలు అందిస్తున్నందుకు మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. తక్కువ చదివిన వారు కూడా ఈజీగా ఆపరేట్ చేసుకునేలా ఈ సేవలు ఉండడం అభినందనీయమన్నారు. అధికారుల్లో జవాబుదారీతనం పెరుగుతుందని, ప్రజలకు వేగంగా సేవలు లభిస్తాయన్నారు. దరఖాస్తు నుంచి పరిష్కారం వరకు అన్నీ నిర్ణీత సమయంలో పూర్తి అవుతాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమైన పేపర్‌లెస్ గవర్నెన్స్ కూడా సాకారమై ఖర్చులు తగ్గుతాయన్నారు. వాట్సాప్‌కే ధ్రువపత్రాలు కూడా పంపి ప్రింట్ తీసుకునే అవకాశం కల్పించాలని, ఫోన్‌లో చూపినా చెల్లుబాటే అవకాశం కల్పించాలని సూచించారు.

తొలగించిన మున్సిపల్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర–మాచర్ల : అకారణంగా తొలగించిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు అబ్రహం లింకన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15 నుండి 20 ఏళ్లుగా పనిచే స్తున్న కార్మికులను ఏ కారణం లేకుండా తొలగించటం దుర్మార్గ వ టున్నారు. అదే విధంగా గత 2 నెలలుగా ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే ఆప్కాస్ కార్మికులను తొలగించినట్లు తెలిపారు. తొలగించిన వారిని పనిలోనికి తీసుకోవాలని అఖిలపక్ష సమావేశంలో నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వేణు బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిద్దె పోగు బాబురావు, ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి నర్రా రంగస్వామి, ఎమ్మార్పీఎస్ మరియ బాబు, ఎం.ఎస్.ఎఫ్ నాయకులు ఎం హరీష్, బీఎస్పీ నాయకులు గుండాల సైదులు, సిపిఐ జెట్టిపాలెం కార్యదర్శి దేరంగుల శ్రీనివాసరావు, సిటియు నాయకులు జి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలపై కాగార్ యుద్ధాన్ని నిలిపి వేయాలి: తెలనాకుల

విశాలాంధ్ర దాచేపల్లి : పర్యావరణ హితులైన ఆదివాసీ లపై కాగార్ యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని సీపీఐ సీనియరు నాయకుడు తెలనాకుల సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నారాయణపు రం టలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభకు ఉమ్మడి గుంటూరు జిల్లా వేదిక కన్వీనరు కోలా నవజ్యోతి అధ్యక్షత వహించారు. ఎవరీ ఆదివాసీలు, వారిని ఎందుకు చంపుతున్నారు అనే కరపత్రంపై చర్చా గోష్ఠి నిర్వహించారు. దీనిలో భాగంగానే వేదిక కన్వీనర్ కోలా నవజ్యోతి మాట్లాడుతూ కార్పోరేట్ కంపెనీలకు అడవిలో ఉన్న అరుదైన 28 రకాల ఖనిజ సంపదను దోచి పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తు న్నట్లు ఆరోపించారు. దీన్ని వ్యతిరేకిస్తున్న ఆదివాసీలను అడవి నుంచి తరిమేయడానికే చేస్తున్న సామూహిక హత్యాకాండను వెంటనే నిలిపి వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చింతారెడ్డి కోదండరామిరెడ్డి, సంఘ కార్యదర్శి, సీపీఐ సీనియరు నాయకుడు బుర్రి కృష్ణారెడ్డి, విశ్రాంత ఉద్యోగులు వల్లంబొట్ల నాగేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు.. బ్రో

విశాలాంధ్ర–గురజాల: పల్నాడు పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు.. బ్రో కార్యక్రమాన్ని మంగళవారం సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించారు. గురజాల పోలీసులు స్థానిక వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఏ. భాస్కర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులు డ్రగ్స్ వద్దు అనే ప్లకార్డ్ లు చేత బూని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినోద్ కుమార్, కానిస్టేబుల్ రెంటపాళ్ళ ప్రసన్నకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర– అమరావతి: డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమానికి శ్రీకారం

చుడుతూ మంగళవారం.మండలకేంద్రమైన అమరావతిలోని మద్దూరు డౌన్ లో అమరావతి సిఐ అచ్చయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వాహించారు. ఈసందర్బంగా సి.ఐ.మాట్లాడుతూ.ఎవ్వరైన డ్రగ్స్ వాడుతున్నారనే సమాచారం ఉన్నయెడల 1972 నెంబరుకి సమాచారం అందించాలని సిఐ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు

సమన్వయంతో తిరునాళ్ల విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర– దుర్గి: అధికారులందరూ సమన్వయంతో పని చేసి శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళను విజయవంతం చేద్దామని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్,ఆలయ వంశపారంపర్య వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 23న జరిగే తిరునాళ్ళ ఏర్పాట్లు, భక్తులకు కల్పించే సదుపాయాల కల్పన గురించి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం తహశీల్దార్ ఫణీంద్ర కుమార్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో అతిపెద్ద తిరునాళ్ళ అని, మనం ఒక లక్షకు పైగా భక్తులు వస్తారని అనుకుంటే పోలీసులు వారు 3 లక్షలు జనం వస్తారని అంచనా వేశారని, ఈ తిరునాళ్ళను ప్రతిఒక్కరం బాధ్యతగా తీసుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతం చేయాలని కోరారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండడంతో తిరునాళ్ళ సమీక్ష సమావేశానికి రాలేకపోతున్నానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారని, అధికారులందరూ వెళ్ళి బాధ్యతగా పనిచేసి తిరునాళ్ళ జయప్రదం చేయాలని మమ్మల్ని పంపించారని తెలిపారు. ట్రాఫిక్, రక్షణ, బందోబస్తు పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని ఎస్సై సుధీర్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, గోపాల్ సింగ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

వైవీ మాతృమూర్తికి నివాళి

విశాలాంధ్ర–నరసరావుపేట: వైసీపీ పార్లమెంటరీ నేత, మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ భౌతికదేహాన్ని నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రకాశం జిల్లా మేదరమెట్ల గ్రామంలోని భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించి, వైవీ సుబ్బారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ పార్టీ పల్నాడు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి, దానా రెడ్డి, రొంపిచర్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చవ రవి పాల్గొన్నారు.

దాహార్తికి చలివేంద్రాలు దోహదం

విశాలాంధ్ర–దుర్గి: వేసవికాలంలో చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ అన్నారు. వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని అన్ని తహశీల్దార్ వారి కార్యాలయాల వద్ద త్రాగునీరు చలివేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు తహశీల్దార్ ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణలో మంగళవారం ఎర్రని మట్టి కుండలతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన ప్రజలకు గ్లాసులో నీటిని పోసి అందించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పోలీసు స్టేషన్, మండల పరిషత్,హౌసింగ్, ఉపాధి హామీ, వ్యవసాయ శాఖ, వెలుగు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయాలతో పాడు బాటసారులకు ఈ చలివేంద్రం అందుబాటులో ఉందన్నారు. సెలవు రోజులు తప్ప ప్రతిరోజు ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు వరకు నౌకర్లు అందుబాటులో ఉంటారని, వాతావరణం చల్లబడే వరకు చలివేంద్రం కొనసాగుతుందని, కావున ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు,వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఎంపీపీ కార్యాలయంలో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర– దుగ్గిరాల: మండల కేంద్రమైన దుగ్గిరాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ షేక్ జబీన్ షాదిక్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు, దంపతులకు పుష్పగుచ్ఛాలను అందించి, సాలువాలుతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు,రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి నిజాముద్దీన్,డీసీ చైర్మన్ గొరసేని అనిల్,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఏళ్ల జయలక్ష్మి,ఎంపిటిసి సభ్యులు చిలువూరు మరియ రోజమ్మ, తాళ్ల అశోక్ యాదవ్, పుతుంబాక సాయికృష్ణ,మాజీ ఎంపీపీ ఉన్నం రూఫస్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండూరు ముత్తయ్య, వల్లూరు నరసింహారావు,గద్దె వాసు,సర్పంచులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర–ఈపూరు: నవోదయం 2 కార్యక్రమంలో భాగంగా ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనుమానిత ప్రదేశాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి వెంకటేశ్వర్లు అన్నారు. అనంతరం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ సారాయి తయారు చేయడం, సారాయి రవాణా చేయటం, సారాయి కలిగి ఉండటం మరియు విక్రయించడం, అటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడాప్షన్ ఆఫీసర్స్ కే శ్రీనివాసరావు, పి.సురేష్, ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర- నరసరావుపేట: ప్రకృతి వ్యవసాయ 2025 వార్షిక కార్యాచరణ ప్రణాళికలో పల్నాడు జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తున్న గ్రామాల్లోని రైతులు ప్రతి ఒక్కరూ ఈ ప్రణాళికలో భాగస్వామ్యం కావాలని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమలకుమారి అన్నారు. గురువారం నరసరావుపేట రావిపాడు రోడ్డు లోని బృందావనంలో రెండవ రోజు సత్తెనపల్లి, నరసరావుపేట, పిడుగురాళ్ల, సబ్ డివిజన్లోని సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ కుమార్ జూమ్ వీడియో కాల్ ద్వారా సిబ్బందితో మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం ప్రకారం భూమి అనారోగ్యానికి గురై, రసాయనక ఆహారం తింటూ ప్రజలందరూ అనారోగ్యానికి మారుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్లో ఈ పరిస్థితిని అధికమించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ విధానంలో రైతులు పంటల సాగు చేయటమే శరణ్యంగా మారిం దని, అదేవిధంగా భూమి ఆరోగ్యంగా ఉంటే పంట కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న స్టేట్ రిసోర్స్ పర్సన్ రాంచంద్రన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ రైతులు సాగు చేసే విధి విధానాలు, వరి,ప్రత్తి మిరప, కంది,మొక్కజొన్న, కూరగాయలు మొదలగు పంటలలో రైతులు ప్రధాన పంటతో పాటు ఐదు రకాల అంతర పంటలు రైతుకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. పల్నాడు జిల్లా అడిషనల్ డిపిఎం ప్రేమ్ రాజ్, స్టేట్ ఎన్ఎఫ్ఏలు మన్విత, లక్ష్మి, జిల్లా శిక్షకుడు సైదయ్య, ఎన్ఎఫ్ఏలు నందకుమార్, సౌజన్య,అప్పలరాజు, మేరీ, మాస్టర్ ట్రైనర్లు సిబ్బంది పాల్గొన్నారు.

బాలల సంరక్షణ పథకాలు సక్రమంగా

అమలు జరపాలి: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో బాలల సంరక్షణ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్ర మంగా అమలు చేసి సత్ఫలితాలు సాధించేలా సంబంధిత శాఖల అధికారులు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశం చారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన జిల్లా బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావే శంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలల రక్షణ చర్యలు సక్రమంగా అమలు కోసం ప్రతి గ్రామ, వార్డు స్థాయిలో బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి 15 రోజులకు ఒకసారి కమిటీలు వారి పరిధిలోని బాల, బాలికల రక్షణ, పునరావాసం, విద్యా, వైద్యం తదితర అంశాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకో వాలన్నారు. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో సక్రమంగా పౌష్టికాహారం అందించేలా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. బడి బయట బాలలను వెంటనే పాఠశాలలో చేర్పించాలని, కౌమార బాలలు పాఠశాల నుంచి డ్రా పౌట్స్ కాకుండా నిరంతరం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పర్యవేక్షించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. బాలల స్నేహ పూర్వక కార్యక్రమాలైన పార్కులు, ఇతర మౌలిక సౌకర్యాల కల్పన కోసం మున్సిపాలిటీలు, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ ఎం.ఉమా దేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మీ, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, కార్మికశాఖ సంయుక్త కమిషనర్ కృష్ణవేణి, జిల్లా పంచాయితీ అధికారి సాయికుమార్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, మెప్మా పీడీ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధి లోని పట్నంబజార్, లాలాపేటల్లో డ్రెన్లు పూర్తి స్థాయిలో ఆక్రమణలు చేసుకోవడం వలన వర్షాకాలం సదరు ప్రాంతం ముంపుకు గురవుతుందని, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొల గించుకోకుంటే జీఎంసీ పట్టణ ప్రణా ళిక విభాగం తొలగిస్తుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. స్థానిక హిమనిసెంటర్, పట్నంబజార్, లాలాపేట, పూల మార్కెట్ సెంటర్, కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం, బృందావన్ అపార్ట్‌మెంట్, చాకలిగుంట వరకు పర్యటించి, డ్రైన్ల ఆక్రమణలను కమిషనర్ మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గాంధీ పార్క్ నుంచి పట్నం బజార్ నుంచి బృందావన్ అపార్ట్‌మెం ట్ వరకు ఉన్న డ్రైన్ పూర్తి స్థాయిలో వ్యాపారస్తుల షాపులు ముందుకు రావడం వలన ఆక్రమణకు గురై మురుగు పారుదల లేక, వర్షాకాలంలో నీరు నిలిచి స్థానిక వ్యాపా రులే ఇబ్బంది పడుతున్నా న్నారు. వ్యాపార సంస్థలు వ్యర్థాలను డ్రైన్‌లోకి వేస్తున్నా రన్నారు. త్వరలో పట్నంబజా ర్‌లో డ్రైన్ల ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. డ్రైన్ ఆక్రమణ చేసుకున్న వారు స్వచ్ఛం దంగా తొలగించుకోవాలన్నారు. డ్రైన్లలో వ్యర్థాలు వేసే సంస్థలపై భారీ అపరాధ రుసుం విధిస్తామన్నారు. గాంధీ పార్క్ నుంచి పట్నం బజార్ వైపు కల్వర్ట్ నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిఈఈని ఆదేశం చారు. బృందావన్ అపార్ట్‌మెంట్ వద్ద డ్రైన్ నిర్మాణంకు చర్యలు తీసుకోవా లని, చాకలిగుంట రోడ్ 100 అడు గులకు విస్తరణ చేసిన అనంతరం జరిగిన ఆక్రమణల తొలగింపు చేపట్టా లని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో కార్పొరే టర్లు సంకూరి శ్రీనివాసరావు, వేములజ్యోతి పద్మజ, డీఈఈ నాగభూషణం, బయాలజిస్ట్ రామారావు, ఎస్ఎస్‌లు ఆయూబ్ ఖాన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - నరసరావుపేట : పల్నాడు జిల్లాలో కొనసాగుతున్న రీ - సర్వే కార్యక్రమం పై మరియు సివిల్ సప్లయ్ సర్వీస్ సక్రమంగా నిర్వహించాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే అన్నారు. కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏ.డి సర్వేయర్, డీ.ఎస్.ఓ (సివిల్ సప్లయ్ ఆఫీసర్), నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల ప్రాంతాలకు చెందిన రెవెన్యూ డివిజన్ అధికారులు, పల్నాడు జిల్లాలోని 28 మండలాల తహశీల్దార్లు,డిప్యూటీ తహశీల్దార్లు,డి.ఐ.టి.ఎస్. ఎస్ మరియు మండల సర్వేయర్లు పాల్గొన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లయ్ సర్వీసులు సక్రమంగా నిర్వహించాలని,సివిల్ సప్లయ్ సర్వీస్ లేని చోట వాటిని క్రమబద్దీ కరించి సక్రమంగా అమల య్యేలా చర్యలు తీసుకో వాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ - సర్వే జరుగుతున్న గ్రామాల్లో రైతులను తీసుకొని వారు సంతృప్తి పడేలా రీ - సర్వే జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి సర్వేయర్, డీ.ఎస్.ఓ., మూడు రెవెన్యూ డివిజన్ ల ఆర్డీవోలు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు,డి. ఐ.టి.ఎస్.ఎస్, అన్ని మండలాల సర్వేయర్లు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరికి ఈకేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర-గురజాల: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బియ్యపు కార్డు కలిగి ఉన్న కార్డుదారులు ప్రతిఒక్కరు కార్డు నందు ఉన్న కుటుంబ సభ్యులు అందరి యొక్క ఈకేవైసీ నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉన్నదని తహసీల్దార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు మండల పరిధిలో ఈకేవైసీ నమోదు కానీ 6884 మంది జాబితాను సంబంధిత చౌక ధరల దుకాణం డీలర్లకు మరియు వీఆర్వోలకు అందజేయడం జరిగింది అని, ఈ కేవైసీ నమోదు చేయించుకొని వారు త్వరితగతిన సంబంధిత డీలరు లేదా వీఆర్వో వద్ద నమోదు చేయించుకోనవలసినదిగా కోరారు.

డాక్యుమెంట్లు పోయినవి

పల్నాడు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, కామేపల్లి గ్రామం, డోర్ నెం.2-143 కాపురస్తులు శ్రీ ఏపూరి గోవిందరాజు, తండ్రి: రాములు అను నేను ది:14-03-2025న విజయవాడ రైల్వే స్టేషన్ నుండి 1 టౌన్ వస్త్రలత దగ్గర ఆటో దిగుచుండగా నా యొక్క నీలి రంగు బ్యాగ్ మిస్‌అయినది. సదరు బ్యాగ్‌నందు విజయవాడ, గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఆర్‌యస్ నెం.52/1ఏ నందు రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెంబర్లు: 7172/2007, 7165/2007, 7173/2007, 7174/2007, 7163/2007 ఒరిజినల్ ప్రతులు పోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ఈ క్రింద తెలుపబడిన చిరునామాకు లేదా ఫోన్ నెంబర్‌కి తెలియజేయగలరు.

ఇట్లు: ఏపూరి గోవిందరాజు
పిడుగురాళ్ళ మండలం, పల్నాడు జిల్లా.
సెల్: 98496 81105

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, వట్టిచెరుకూరు మండలం, గారపాడు గ్రామం కాపురస్తుడు పాలెపు ప్రభుదాసు, S/o. రామయ్యగారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు ది.10-10-1987వ సం. గుంటూరు యస్.ఆర్.ఓ.లో దస్తావేజు నెం.2853/1985గా గుంటూరు సిటీ, రామచంద్రాపురానికి చెందిన ఆచార్యులుగారి వద్ద నుండి క్రయం పొంది ఆ తదాది సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్న ఆస్తికిచెందిన ఒరిజినల్ దస్తావేజును తీసుకొని వట్టిచెరుకూరు తహశీల్దారు గారి ఆఫీసుకు పని నిమిత్తం వచ్చి, సంబంధిత అధికారులకు జిరాక్స్ కాపీ ఇవ్వడానికి వట్టిచెరుకూరు సెంటర్‌లో గల ఇంటర్‌నెట్ సెంటర్ నందు జిరాక్స్ తీయించుకొని వచ్చి తహశీల్దారు ఆఫీసులో అందజేసి తిరిగి ఇంటికి వెళ్ళు క్రమంలో చూసుకొనగా సదరు ఒరిజినల్ దస్తావేజు కనిపించలేదు. ఆ చుట్టుప్రక్కల మరియు జిరాక్స్ తీయించిన ఇంటర్‌నెట్ సెంటర్ నందు విచారించిననూ దొరికియుండలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నాక్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుగాక సదరు దస్తావేజును ఉపయోగించి ఎవరైనా అన్యాక్రాంతములు చేసినయెడల నాక్లయింటు తీసుకొను చట్ట పరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

వి.వి. సుధాకర రావు, అడ్వకేట్,
8/1 అరండల్‌పేట,గుంటూరు, సెల్: 9866813675

డాక్యుమెంట్లు పోయినవి

పల్నాడు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, ధూళ్ళిపాళ్ళ కాపురస్తులు శ్రీ చిలకా కిరణ్ కుమార్, తండ్రి: రాములు అను నేను ది:13-03-2025న విజయవాడ నుండి ఉయ్యూరు బస్ స్టేషన్‌లో బస్సు దిగే సమయంలో నా యొక్క ఎరుపు రంగు బ్యాగ్ మిస్‌అయినది. సదరు బ్యాగ్‌నందు విజయవాడ, గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఆర్‌యస్ నెం.52/1ఏ లోని ఒరిజినల్ దస్తావేజులు నెంబర్లు: 7162/2007, 7161/2007, 7160/2007, 7164/2007, 7159/2007 ఒరిజినల్ ప్రతులు పోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ఈ క్రింద తెలుపబడిన చిరునామాకు లేదా ఫోన్ నెంబర్‌కి తెలియజేయగలరు.

ఇట్లు: చిలకా కిరణ్ కుమార్
ధూళ్ళిపాళ్ళ గ్రామం, పిడుగురాళ్ళ మండలం
సెల్: 94934 13456

ప్రకటన

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్‌డివిజన్) వారి కోర్టులో
I.A. No. 1126 / 2018 in O.S. No. 74 / 2013
బిట్వీన్ :
అలా లక్ష్మీ సామ్రాజ్యం. ...పిటీషనర్/వాది
మరియు
కొనకండ్ల సుశీలమ్మ వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
ఆర్-1: పై నెంబరు ఐ.ఏ.1126/2018 లో పిటీషనర్/వాది ది.17-07-2018న శ్రీ కోర్టువారు పై నెంబరు దావాను డిస్మిస్‌చేస్తూ ఇచ్చిన ఆర్డర్‌ను తొలగించి దావాను రెస్టోర్/పునరుద్ధరించవలసినదిగా కోరుచూ ఉన్నందున 1వ రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది.21-03-2025న ఉ॥గం॥10-30ని॥లకు పై కోర్టులో మీరు స్వయంగా కాని లేక న్యాయవాది ద్వారా కాని హైజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలసినది.లేనియెడల పై కోర్టు వారు పై నెంబరు పిటీషన్‌లో మీకు పరోక్షముగా తీర్మానించగలరని ఇందుమూలముగా పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన చేయడమైనది.

పి. సాంబశివ రావు, అడ్వకేట్
పిడుగురాళ్ళ

ఏఎన్‌యూ దూరవిద్య కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 2025 విద్యాసంవత్సరానికి సెమిస్టర్ విధానంలో వివిధ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తుందని చెప్పారు. న్యూఢిల్లీ, యూనివర్సిటీ (గ్రాంట్ కమీషన్, డెబ్(డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో) అనుమతి కలిగి యూజీ, పీజీ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పీజీ ఆర్ట్స్ 11 కోర్సులు, యూజీ ఆర్ట్స్ 9 కోర్సులు, పీజీ కామర్స్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్ 3 కోర్సులు, యూజీ కామర్స్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్ 3 కోర్సులు, లైబ్రరీ ప్రోగ్రామ్స్ 2 కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. పీజీ సైన్స్ విభాగంలో ఎమ్మెస్సీ బోటని, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషనల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎంపీఏ తదితర 11 సైన్స్ కోర్సులలో ప్రవేశం పొందే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు.

కోర్సుల కాలవ్యవధి, విద్యా అర్హతలు, ఫీజులు తదితర వివరాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్య కేంద్రం www.anucde.info అధికారిక వెబ్‌సైట్ నుంచి, ఫోన్ నంబర్స్-98484 77441, 0863-2346323లలో సంప్రదించవచ్చుని తెలిపారు.

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా మేడికొండూరు(మం),మేడికొండూరు గ్రామపంచాయితికి 2025-2026 సం॥నకు గాను ఈ దిగువ చూపబడిన సామానులు సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు గ్రాంపంచాయితి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే ది :24-03-2025వ తేదీ ఉ॥గం॥11:00ల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము 3:00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు దిగువ చూపబడిన ధరావత్తు చెల్లించవలయును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా లేదా మార్పు చేయుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము గలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1.	2025-26సం॥నకు గాను ప్రజారోగ్య సామానులు,P.W.S సామానులు, ఎలక్ట్రికల్ సామానులు,స్టేషనరీ సామానులు, బోరుపంపు సామానులు మరియు పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం వగైరా సరఫరాచేయుటకుగాను.	200.00 (ప్రతి సామానులుకు గాను)

ప్రదేశము: మేడికొండూరు
తేది: 18.03.2025

(సం॥) జి.నాగ సురేష్
పంచాయితి కార్యదర్శి
మేడికొండూరు గ్రామపంచాయతి

టెండరు ప్రకటన

R.O.C. No. 01/2025, తేది: 18-03-2025

గుంటూరు జిల్లా,మేడికొండూరు(మం),సిరిపురం గ్రామ పంచాయతీకి 2025-2026సం॥నకు ఈ దిగువ షెడ్యూల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, వీధి లైట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, కంప్యూటర్ ఆపరేటర్ వ్యక్తి సేవలు మరియు 2025-2026సం॥నకు ప్రజారోగ్య సామాన్లు,P.W.S స్కీమ్ సామాన్లు విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనరీ సామాన్లు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గారిచే గాని వారిచే అనుమతి పొందిన వారిచే గాని ది.26-03-2025 మ॥గం॥1-00ల వరకు స్వీకరించబడి అదే రోజు సా॥గం4-00లకు హాజరైన టెండర్ దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రసీదు పొంది టెండర్ ఫారంనకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరాలు కార్యాలయపు పని వేళల యందు అడిగి తెలుసుకొనవలెను.

వ.నెం.	టెండరు వివరములు	టెండరు ధరావత్తు
1.	2025-26సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపర్ కం డ్రైన్ క్లీనర్ పోస్టునకు	రూ. 100
	2025-26సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టునకు	రూ. 100
	2025-26సం॥నకు టెండరు పద్ధతిపై పంప్ ఆపరేటర్ పోస్టునకు	రూ. 100
	2025-26సం॥నకు టెండరు పద్ధతిపై ప్రజారోగ్య సామానులు సప్లైచేయుటకు	రూ. 200
	2025-26సం॥నకు టెండరుపద్ధతిపైP.W.Sస్కీమ్‌సామానులు సప్లైచేయుటకు	రూ. 200
	2025-26సం॥నకు టెండరు పద్ధతిపై విద్యుత్ విడిభాగాలు సప్లైచేయుటకు	రూ. 200
	2025-26సం॥నకు టెండరు పద్ధతిపై స్టేషనరీ సామానులు సప్లైచేయుటకు	రూ. 200

స్థలం : సిరిపురం
తేది: 18.03.2025

(సం॥) తోట శ్రీనివాసరావు
పంచాయితి కార్యదర్శి
గ్రామపంచాయతి, సిరిపురం

చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర-తాడేపల్లి: ఎంటీఎంసీ పరి ధిలో భాగమైన తాడేపల్లిని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని ఎంటీఎంసీ కమిషనర్ ఎస్కే ఆలిం భాష తెలిపారు. మంగళవారం తాడేపల్లి పట్టణంలోని బైపాస్ రోడ్డులో భాగమైన సీఎస్ఆర్ కళ్యాణమండపం రోడ్డు, ఆశ్రమం రోడ్డు దగ్గర ప్రాంతాల్లో పరిస్థితి సిబ్బందితో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. పట్టణంలోని అన్ని సచివాలయాల పరిధిలో చెత్తను పూర్తిగా తొలగించడమే తమ ధ్యేయమని తెలిపారు. ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిష నర్ శ్రీకాంత్, అదనపు కమిషనర్ కె.శకుంతల, స్థాని కులు వై.ప్రసాద్, వై.బాలకృష్ణ, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, గొర్ల వేణుగోపాల్ రెడ్డి, బి.శివ రాజేష్, కుమార్ రెడ్డి, కె.ప్రసాద్, పి.సంపత్, టి.అనిల్, రామారావు, డి.దాసు, కుసుమ, బి.వెంకట రెడ్డి, నాగమల్లేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

105వ రోజుకు చేరిన దీక్షలు

విశాలాంధ్ర-తాడేపల్లి : తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం తాడేపల్లి ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 105 రోజులకు చేరుకున్నాయి. దీక్షలో ఎన్.సుబ్బారావు, కేజీకే మూర్తి, ఎం.గురవయ్య, కె.హగ్గయ్య, కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కొర్రపాటి ఆదినా రాయణ, బి.అంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్చల ద్వారా కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అందుకు ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి జోక్యం చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, టి.దుర్గ భవాని, ఈ.సారమ్మ, పి.బుజ్జి, రమణ, లక్ష్మి, డి.రమణ, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో సత్తాచాటిన హిందూ ఫార్మశి విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కెవిఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మశి కళాశాల వారు ఈ నెల 12, 13 తేదీల్లో నిర్వహించిన నేషనల్ స్కాప్స్ యూటోరియా అంతర కళాశాల పోటీల్లో అమరావతిరోడ్డులో ఉన్న హిందూ ఫార్మశి కళాశాల బి.ఫార్మశి, ఫార్మా.డి విద్యార్థులు పాల్గొని వాలీబాల్, క్యారమ్స్‌లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. ఈ మేరకు మంగళవాం కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సీహెచ్.అజిత్‌బాబులు పాల్గొని ఆటల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న 12 మంది విద్యార్థుల్లో ప్రతి విద్యార్థికి రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతి ప్రకటించారు.

ఎస్సీ వర్గీకరణపై హర్షం

విశాలాంధ్ర-దుర్గి: రాష్ట్ర యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేపట్టేందుకు ప్రభుత్వం ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉసురు పాటి బ్రహ్మయ్య నాయకత్వంలో పల్నాడు జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున పల్నాడు జిల్లా కన్వీనర్ పేరు పోగు రామయ్య ధన్యవాదాలు తెలియజేశారు. తాము మొదటి నుండి ఎస్సీ వర్గీకరణ జిల్లాల యూనిట్‌గా కాకుండా రాష్ట్ర యూనిట్‌గా వర్గీకరణ జరగాలని ప్రభు త్వానికి విన్నవించుకుంటూ వస్తున్నాము. ఈ సంద ర్భంగా ఏకసభ్య కమిటీ చైర్మన్ మిశ్రా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు అగ్రిగోల్డ్ కన్నీటి పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తెనాలి : అగ్రిగోల్డ్ బాధి తులకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం ఉదయం 10 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ధర్నా చౌక్ వరకు జరిగే అగ్రి గోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రకు తెనాలి డివిజన్‌లోని అగ్రిగోల్డ్ బాధి తులు తరలిరావాలని అగ్రిగోల్డ్ కస్ట మర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్య క్షులు షేక్ బషీర్, తెనాలి కార్యదర్శి సిహెచ్. నరసింహారావు పిలుపుని చ్చారు. గాంధీనగర్ సీపీఐ కార్యాల యంలో మంగళవారం జరిగిన సమావేశంలో బషీర్ మాట్లాడుతూ కన్నీటి పాదయాత్ర జయప్రదం చేయా ల్సిన అవసరాన్ని వివరించారు. కర పత్రాలు పంపిణీ చేశారు. అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు పాల్పడి పది సంవత్సరాలు పైబడినా గత తెలుగు దేశం ప్రభుత్వం, వై.సి.పి. ప్రభుత్వం కూడా ఏ మాత్రం పట్టించుకోలే దన్నారు. నేడు అధికారంలో నున్న కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెల్లిస్తా మన్న వాగ్దానం అలాగే మిగిలి పోయిందన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ రఫీ, సుధాకర్, శ్రీనివాసరావు, సీనియర్ సి.పి.ఐ. నాయకులు బొల్లిముంత కృష్ణ, పి.వి.రాఘవ, శివపార్వతి, అరునకుమారి, అంజలి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఒంటిపూటబడులు సక్రమంగా అమలు కావడం లేదు, చిలకలూరిపేట పట్టణం, మండలంలో ఉన్న కార్పొరేట్ ,ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు రెండు పూటల పాఠశాలలు నిర్వహిస్తున్నారు. సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నుంచి డిమాండ్ చేస్తున్నామని ఏఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ బి.రాంబాబు నాయక్ అన్నారు. మంగళవారం తహశీల్దార్ హుస్సేన్ ,మండల విద్యాశాఖ అధికారిణి వివిఎస్ రత్న కళలకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలం కాబట్టి ఎండ తీవ్రత 34 డిగ్రీల నుంచి 44 డిగ్రీల వరకు ఉంటుంది. విద్యార్థులు ఉదయం 8 గంటల నుంచి ఇంటి నుంచి బయలుదేరిన విద్యార్థులు మధ్యాహ్నం ఆకలికి ఉండలేరు. కొన్ని పాఠశాలలు ప్రభుత్వం అమలు చేసిన సమయా లను అమలు చేయడం లేదు, ఎండ తీవ్రత వలన విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే పాఠశాల యాజ మాన్యాలు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. రెండు పూటల పాఠశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు తగిన న్యాయం చేయ్యాలని అధికారులను కోరారు.

అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్ర జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: పది సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రని ప్రభుత్వం దృష్టికి తీసుకురావటానికి ఈ నెల 19న జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల చలో విజయవాడ బాధితుల కన్నీటి పాదయాత్రను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ బాధితుల నియోజవర్గ గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు కోరారు. సిపిఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ . అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను రక్షించాలని బాధితుల డిపాజిట్ల సొమ్ము చెల్లించాలని చట్టబద్ధమైన కమిటీని నియమించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, బాధితుల కన్నీరు తుడవాలని మరో ప్రాణం పోకుండా కాపాడాలని ఆరు మాసాలకు కాల పరిమితిలో అగ్రిగోల్డ్ బాధితుల పూర్తి సమస్య పరిష్కారం చూపి న్యాయం చేయాలనిడిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు , తిరుపతి రావు తదితరులు అందరు జరిపిన పోరాటం గత ప్రభుత్వం అనేక పోరాటాలు ఫలితంగా ఇచ్చిన 900 కోట్ల రూపాయల పరిహారం మిగిలిన పరిహారాన్ని సుమారు 6700 కోట్ల రూపాయలు పూర్తి విచారణ జరిపి మేము చెల్లిస్తామని కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాడు ప్రజానాట్యమండలి కార్యదర్శి భైరా పట్నం రామకృష్ణ, కారంపూడి చెన్నకేశవ ముని, మంత్రాలు ప్రసాదు, శివన్నారాయణ. ఉదయ్ శేఖరు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణలో రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకోవడంపై మాజీమంత్రి డొక్కా హర్షం



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వర్గీకరణ విషయంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని యూనిట్ తీసుకుంటూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయ మని మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. స్థానిక అరండ ల్‌పేటలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2000లో సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలికారన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటం జరుగుతుందని, రాష్ట్రంలో వివిధ రాజ కీయ పార్టీలు, దళిత, బహుజన, ప్రజా సంఘాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపాయన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వలన మధ్యలో కొంత అంతరాయం కలిగిందని, అయితే సుప్రీంకోర్టు తీర్పుతో వర్గీ కరణ అమలుకు దేశ వ్యాప్తంగా ఆమో దం లభించిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన వైఖరి ఏమిటో నేటి వరకు తెలపకపోవటం దుర్మార్గమని దుయ్య బట్టారు. ఆ పార్టీ దళిత వ్యతిరేకతకు నిదర్శనమని విమర్శించారు. ఇప్పటి కైనా వచ్చిన అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని శాసనసభ, మండ లిలో వర్గీకరణ పట్ల తమ వైఖరి తెలిపి చేసిన తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎస్ఎస్ అధ్యక్షులు చావలి బాలస్వామి, అత్తోట జోసెఫ్ కుమార్, అప్పారావు, ఏసుదాసు, సొపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పసిమనసుల్లోని ప్రేమ ఎంతో మధురం: దిలీప్‌రాజా

విశాలాంధ్ర-తెనాలి : చిన్నపిల్లల మనసుల్లోని ప్రేమ వెలకట్టలేనిదని సినీదర్శకుడు, మా-ఏపీ వ్యవస్థాపకులు దిలీప్‌రాజా అన్నారు. కల్మషం లేని పసి హృదయాల్లోని ప్రేమను చేశానన్నారు. తెనాలిలో మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గా నికి చెందిన ఓ పాఠశాల విద్యార్థులు తెనాలి వచ్చి తనను కలిసి ఫోటోలు తీయించుకోవడం చూస్తుంటే తనపై పసి బిడ్డలు చూపించిన ప్రేమకు వెలకట్టలేనని వ్యాఖ్యానిం చారు. వందల మంది విద్యార్థులు సెల్ఫీలు తీసుకోవడం, తనతో చేతులు కలిపేందుకు పోటీ పడడం చూస్తుంటే నాకు వింత అనిపించిందన్నారు. తాను దర్శకత్వం వహించిన అంబేద్కర్ వందభాగాల సీరియల్ అందుకు ప్రధాన కారణమన్నారు. టీచర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దర్శకులు నరేష్, మణివరన్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రేడియం జాకెట్‌లు, గ్లౌజులు ధరించి విధులు నిర్వహించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారీ వెంబడి వ్యర్థాలను తొలగించే కార్మికులు రేడియం జాకెట్స్, గ్లౌజులు ధరించి విధులు నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కమిషనర్ ఆదేశాల మేరకు బయాలజిస్ట్ రామారావు నేతృత్వంలో కాకాని జంక్షన్ నుంచి బుడంపాడు జంక్షన్ వరకు కార్మికులు జాతీయ రహదారి వెంబడి ఉన్న వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ రహదారి వెంబడి వ్యర్థాలు గుట్టలుగా ఉంటున్నాయని, రాత్రి సమయాల్లో వ్యర్థాలను వేసే వారిని గుర్తించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యర్థా లకు కొందరు ఆకతాయిలు నిప్పు పెట్టడం వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కల్గుతుందన్నారు. అలాగే ప్రధాన రహదారి వెంబడి కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తున్నారని, ఆయా వ్యర్థాల తొలగింపుకు నగరపాలక సంస్థ ప్రత్యేకంగా కార్మికులను కేటాయించుకొని చేస్తున్నా మన్నారు. జాతీయ రహదారిపై నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది కనుక విధులు నిర్వహించే కార్మికులు రేడియం జాకెట్స్ తప్పనిసరిగా ధరించాలన్నారు. బయా లజిస్ట్ రామారావు, ఎస్ఎస్ రాంబాబు పాల్గొన్నారు.

మూడు దశాబ్ధాల మాదిగ జాతి పోరాటం విజయవంతం

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర యూనిట్‌గా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు జరిపేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపినందుకు ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం ఒక ప్రకటనలో నాగరాజు మాదిగ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రంజాన్ మిశ్రా కమీషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ వర్గీకరణకు ఆమోదముద్ర వేసి మంత్రివర్గంలో ఆమోదించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. మూడు దశాబ్దాలకు పైబడి అలుపెరగని ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే ఈ విజయమని, ఈ విజయాన్ని అంబేద్కర్‌వాదుల విజయంగా ఆయన అభివర్ణించారు. మాదిగ జాతిని మనువాదులకు బానిసలుగా మార్చి కుట్ర చేస్తున్న మందకృష్ణ మాదిగ కబంధహస్తాల నుంచి మాదిగ జాతిని కాపాడగలిగిన ఒక బలమైన వ్యక్తిగా ఉన్న ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐక్యరాజ్యసమితిలో హిందీకి మరింత ప్రాధాన్యం

-యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

విశాలాంధ్ర-విజయవాడ: ఐక్యరాజ్యసమితిలో హిందీ భాష వినియోగాన్ని ప్రోత్సహించే ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత భారతీయ రాయబారి కార్యాలయ ప్రధాన అధికారి పర్వతనేని హరీష్‌తో న్యూయార్క్‌లోని ఆయన కార్యాలయంలో సమావేశయ్యారు. హిందీ వినియోగానికి సంబంధించిన అనేక అంశాలను వీరిరువురు చర్చించారు. ఐక్యరాజ్యసమితి నుంచి హిందీలో వార్తలను ప్రసారం చేయడంతో పాటు హిందీ భాషను మరింత మందికి చేరువ చేసే ప్రాజెక్టును మరో 5 సంవత్సరాల పాటు పొడిగించేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భారత్ ప్రతి ఏడాది ?13 కోట్లు అందజేస్తుందని, ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా కొనసాగుతోన్న ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో ఒక ప్రత్యేక యాప్ ద్వారా మరింత బలోపేతం చేయాలని యోచన జరుగుతోందని తెలిపారు.ఆచార్య యార్లగడ్డ మాట్లాడుతూ, విదేశాంగమంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన తొలి నేత అని, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు కూడా హిందీలో ప్రసంగించారని గుర్తుచేశారు. అలాగే, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల సమయంలో వివిధ దేశాధినేతలతో హిందీలోనే చర్చలు జరుపుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితిలో అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్ భాషలు అధికార భాషలుగా ఉన్నాయని, హిందీని కూడా అధికార భాషగా గుర్తింపు పొందేలా చేయడం అటల్ బిహారీ వాజ్‌పేయి గారి కలగా ఉందని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు.

21న ఎంపీ ఇఫ్తార్ విందు

ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన టీడీపీ మైనారిటీ నేత ఫతావుల్లా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) కార్యాలయంలో ఇఫ్తార్ విందుకు ఆహ్వానం పలికారు. సోమవారం విజయవాడ కొత్తపేటలోని బిద్మత్ ఘర్ కార్యాలయంలో తెలుగు పార్టీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా ఇఫ్తార్ విందు ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వతేదీన విజయవాడ గురు నానక్‌కాలనీలో ఎన్టీఆర్ భవనలోలో ముస్లీం సొదరులకు విఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆహ్వానం మేరకు ముస్లీం సొదరులు అతిధ్యాన్ని స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎమ్మెల్యేలు, ముస్లీం మత పెద్ద, జమాతుల మత పెద్దలు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రతి ముస్లీం సొదరులు ఈ కార్యక్రమానికి హాజరై ఇఫ్తార్ విందు స్వీకరించాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ నాయకులు రజావుల్లా, అన్సార్, ఇమ్రాన్, జాహిద్, సుభాని, సత్తార్, కరీముల్లా, ఆలీ, నజీబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా కరాటేలో కొమ్మారెడ్డికి ప్రథమస్థానాలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఆల్ ఇండియా కరాటే పోటిలలో కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాలు సాదించడం అనందదాయకమని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మంగళవారం పాత్రికేయులకు వివరిస్తూ హర్షం వ్యక్తంచేశారు .ఈ సందర్బంగా కొమ్మారెడ్డి కిషోర్ వివరిస్తూ ఈ నెల 16 వ తేదిన కృష్ణాజిల్లా మచిలీపట్టణం పోలీస్ ఫంక్షన్ ఫ్లాజా నందు జపాన్ షితో రియూ కరాటే స్కూల్ ,షుకొకై ఇజుషి ఆంధ్రప్రదేశ్ వారిచే నిర్వహింపబడిన జె ఎస్ కె ఎస్ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 కరాటే పోటీలను నిర్వహించారన్నారు .వివిద రాష్ట్రల నుండి సుమారు 750 మంది పైగ విద్యార్థులు పాల్గోన్నారన్నారు. ఈ పోటిలలో పాల్గొన్న స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులైన పి యోక్షిత (5 వ తరగతి) 11 సం ,,కటా విభాగంలో ప్రథమ స్థానం ,కె ఎల్ జి ఎస్ హర్షిణి (4 వ తరగతి) 9 సం ,,కటా విభాగంలో ప్రథమ స్థానం,ఎం డి ఫర్హాన్ (5 వ తరగతి) 9 సం ,,కటా విభాగంలో ప్రథమ స్థానం ,టి దీక్షిత్ (3 వ తరగతి)9 సం ,,కటా విభాగంలో ప్రథమ స్థానం ,జి సిరి (4 వ తరగతి)9 సం ,,కటా విభాగంలో తృతీయ స్థానాలలు సాధించరాని తెలిపారు .విద్యార్థులు ఇంతటి ప్రతిభను కనబరచడానికి కృషి చేసిన కరాటే కోచ్ స్లునం వెంకటేశ్వరరావు ను ,అద్భుత ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ,కరెస్పాండెంట్ కె ఎస్ వి జి శోభ ,ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు ,పలువురు తల్లిదండ్రులు ,ఉపాధ్యాయినీ ,ఉపాద్యాయులు ,తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలిపారు.

పేదలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గుడివాడ : ఆపదలో ఉన్న వారిని అదుకోవడంలో జడా జానన్న ముందు ఉంటారాని, గత 2రోజలు క్రితం యాక్సిడెంట్‌లో మృతి చెందిన పుసుపులేటి నిరిక్షణ్ కుట్టుంబ సభ్యులకు, క్యాన్సర్ బారిని పడి రక్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులకు జడా జన్నన్న ఛారిట్రబుల్ ట్రస్టు దారా రూ. 13వేలు అందించడం గొప్ప విషయమాని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకార్ అన్నారు. మంగళవారం స్థానిక గుడ్‌మెన్ పేటలోని జడా జనన్న చారిట్రబుల్ అధ్వర్యంలో చైర్మన్ జడా జాన్‌రాజు (జనన్న) మృతి చెందిన నిరిక్షణ్ కుటుంబ సభ్యులకు రూ.10వేలు, క్యాన్సర్ వ్యాదిని పడి చికిత్స పొందుతున్న వ్యక్తికి రక్తం నిమిత్తం రూ.3200 అర్థిక సహయం అందజేశారు. ఈ సందర్బంగా కంచర్ల సుధాకార్ మాట్లాడుతూ జడా జనన్న అయన ట్రస్టు ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కరోనా సమయ్యలో ఎన్నో కుటుంబాలకు అర్థిక సహయం అందించడం జరిగిందన్నారు. అయన సేస్తున్న సేవాను అదర్శంగా తీసుకుని దాతలు ముందుకు రావలన్నారు. ఈ కార్యక్రమంలో పలువరు దళిత నాయకులు కొడాలి బాలు, కాటూరి శ్రీనివాస్, కలపాల ఏసురాజు, నిరంజన్, అదంకి ఏబేల్, దిలిఫ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అడపా బాబ్జీ అడుగు జాడల్లో పయనించాలి

విశాలాంధ్ర - గుడివాడ : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి తృతీయ వర్ధంతిని బాబ్జీ సేన కన్వీనర్ అద్దేపల్లి పురుషోత్తం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక ఏజికె సెంటర్‌లోని అడపా బాబ్జీ విగ్రహాం వద్ద వైసిపి నాయకులు పాల్గొని అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్బంగా వైసిపి నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, వెంపటి సైమన్‌లతో కలసి అద్దేపల్లి పురుషోత్తం మాట్లాడుతూ ప్రజా నాయకులకు మరణం ఉండదని, వారు చేసిన మంచి పనుల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాంన్నారు. ఈ కార్యక్రమంలో అడపా బాబ్జి అభిమానులు డివిఎస్ శ్యామ్‌కుమార్, మాచీరాజు, పందిళ్ళ మల్లి, యార్లగడ్డ మురళి, అడపా పండు, నల్లమోతు జగదీష్, అడపా నాగరాజు, పుచ్చకాయల సురేష్, యడ్ల పల్లి బుజ్జులు, పంచకర్ల వెంకట్, కోర్నిపాటి గణపతి తదితరులు పాల్గొన్నారు.

రామాలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర- కంచికచర్ల : కంచికచర్ల శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానం (రామాలయం) పునః ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలలో భాగంగా హెూమాలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ, శిఖర సంప్రోక్షణ కార్యక్రమాలను వేదపండితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయంలో విశ్వక్సేన పూజ, కర్మణి పుణ్యాహవాచనం, స్వామివార్లకు స్నపనతిరువంజ నము,అలంకరణ, పంచసూక్త సహిత పరమాత్మక హెూమం, పూర్ణాహుతి కార్యక్రమాలను వేద పండితులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహెూత్సవ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించారు. రామాలయ వార్షికోత్సవ వేడుకలు, స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు కంచికచర్ల పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తుల రాకకు తగ్గట్లుగా రామాలయ అభివృద్ధి కమిటి అన్ని ఏర్పాట్లు చేసింది. ఆలయ పూజారి శ్రీ భాష్యం వెంకట రామ శేష భట్టర్ (తారం బాబు) ఆధ్వర్యంలో వేద పండితులు హెూమా పూజాది, పూర్ణాహుతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయంలో పెద్ద ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. భక్తులు వేలాదిగా పూజలు, హెూమ పూర్ణాహుతి కార్యక్రమాలలో పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యం

విశాలాంధ్ర- కంచికచర్ల: కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పేర్కొన్నారు.ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశానుసారం కూటమి నేతలతో కలిసి కంచికచర్ల టిడిపిపార్టీ కార్యాలయంలో కార్యకర్తల సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ జెండా అండా అని, దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందని ఆయన అన్నారు.కార్యకర్తల సంక్షేమ అభివృద్ధికి టీడీపీ ఎల్లవేళ లా పెద్దపీట వేస్తుదా న్నారు. రాష్ట్రం లో టిడిపి సభ్యత్వం తీసుకున్న వారు కోటిపైగా ఉన్నారని కోగంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీ నారాయణ, నన్నపనేని నరసింహారావు, క్లస్టర్ ఇన్చార్జిలు గుత్తారత్నం,తాడపనేని లక్ష్మణరావు, గుర్రం రామకృష్ణ,టౌన్ టిడిపి పార్టీ అధ్యక్షులు వేమా వెంకటరావు, టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు వార్డు మెంబర్ గుత్తఓంకార్, బుడ్డి సూర్య ప్రకాష్ ,మండల సమైక్య అధ్యక్షురాలు నల్లనాగుల అరుణ, బూత్ కన్వీనర్లు తోట మల్లి కార్జున్ రావు, బాణావాత్ సుధాకర్,సైదులు, పాల్గొన్నారు.